RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి110 పేజీలు 04 శనివారం04అక్టోబర్2025

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440




# పారిశ్రామికాభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ

మన సాక్షి గొంతుక డెస్క్ పారిశ్రామికాభివృద్ధికి కేరాఫ్‌గా తెలంగాణ నిలిచిందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో హైటెక్స్, హెచ్ఐసీసీలో 3రోజులపాటు జరిగే 'జీటో కనెక్ట్-2025'ను కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిషన్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు



# కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ఇలా..

మన సాక్షి గొంతుక డెస్క్ అభ్యర్థుల ఎంపికపై కూలంకుశంగా చర్చ జరిగింది. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత డీసీసీలకే అప్పగించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులే స్థానికంగా బలాల ఆధారంగా ఎంపిక చేసుకునే వీలు కల్పించారు. జెడ్పీటీసీల విషయంలోనూ డీసీసీ అధ్యక్షులు నలుగురు అభ్యర్థులను ఎంపిక చేసి పీసీసీ అధ్యక్షుడికి పంపుతారు. అధిష్టానం రహస్యంగా సర్వే నిర్వహించి, నలుగురిలో ఒకరి పేరు ను ఖరారు చేస్తారు. అభ్యర్థుల జాబితాను మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు అధిష్టానానికి అందజేసినట్లు సమాచారం



# గొప్ప నాయకుడు దత్తాత్రేయ

మన సాక్షి గొంతుక డెస్క్ అలయ్ బలయ్ వేడుకలో కవిత వ్యాఖ్యలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బండారు దత్తాత్రేయను 'బీజేపీ నాయకుడు గానో, గవర్నర్ గానో కాదు, అందరినీ కలుపుకుని వెళ్లే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప నాయకుడు'గా అభివర్ణించారు.






# రేవంత్ రెడ్డిని వదిలి పెట్టను

మన సాక్షి గొంతుక డెస్క్ పీకే మాట్లాడుతూ..రాహుల్ గాంధీ కూడా రేవంత్ ను రక్షించలేరు. ఎవరూ రక్షించలేరు. మేము ఆయన్ను వచ్చే ఎన్నికల్లో ఓడించడం ఖాయం అని చెప్పారు. పీకే రాజకీయ వ్యూహకర్తగా పనిచేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి తన సాయాన్ని కోరినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు

# రాజకీయాల నుంచి జగ్గారెడ్డి బ్రేక్



మన సాక్షి గొంతుక డెస్క్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన ప్రకటన చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనని తేల్చి చెప్పారు.



## మనాలి ఠాకూర్ మండలం ఆకనపల్లి గ్రామంలో శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు.

## ఘనంగా పదవి విరమణ పాల్గొన్న మంత్రివర్యులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అయినటువంటి లాల్ కోట వీరస్వామి ఘనంగా పదవి కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులైనటువంటి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు అదేవిధంగా పదవి విరమణ పొందుతున్న లాల్కోట వీరస్వామి మాట్లాడుతూ నా జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను ఈ కష్టాలను ఛేదించాలి అంటే ఏదో ఒకటి సాధించాలనే తపనతో నేను పట్టు వదలని విక్రమార్కుల్లాగా ప్రయత్నం చేస్తూ ఈ యొక్క మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జాబ్ ను సంపాదించాను అని అన్నారు అదేవిధంగా పాల్గొన్న మంత్రివర్యులు మాట్లాడుతూ జాబుకు కావలసిన వయస్సు అర్హత ఇంకో మూడు నెలలు అయితే అయిపోతుందనంగా గా ఈ జాబు సంపాదించిన వీరస్వామి యొక్క తపన పట్టుదల ప్రతి యువతి యువకులలో స్ఫూర్తినింపాలని కోరుకుంటున్నా అని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో అనేకమంది మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొనడం జరిగింది

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చేంతవరకు పోరాడుతాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 3 హైదరాబాద్ స్థానిక సంస్థలలో 42 శాతం రాజకీయ రిజర్వేషన్ వచ్చేంతవరకు అలాగే చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు పోరాటం కొనసాగుతుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం రోజున ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి గవర్నర్ కి పంపి ఆరు మాసాలు దాటినప్పటికీ ఆ బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అందుకు కారణం 42 శాతం రిజర్వేషన్ బీసీలకు ఇస్తే ఆ క్రెడిట్ మొత్తం కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందనే భయంతో బిజెపి వెనకడుగు వేస్తోందని షెడ్యూల్ 9 లో బీసీ బిల్లు ను చేర్చకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతుందనే విషయాన్ని బీసీలందరూ గ్రహించారని తగు సమయంలో తగు మూల్యం చెల్లించుకునేందుకు బిజెపి పార్టీ సిద్దంగా ఉండాలని ఆయన అన్నారు. జనాభా దామాషాలో ఏ కులం జనాభా ఎంత ఉంటే ఆ కులానికి అంతే పద్ధతుల్లో విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ కల్పిస్తే వచ్చే నష్టం ఏమిటో బిజెపి నేతలు సమాధానం చెప్పాలని, రాజకీయ రిజర్వేషన్ అనేది మా హక్కు అని ఎవరు అడ్డుకున్నా బీసీ రాజకీయ రిజర్వేషన్ సాధించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అక్టోబర్ 8 హైకోర్టు తీర్పు తర్వాత బీసీ సంఘాలను సమీకరించి భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించి తగు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.



## గౌడ సంఘం నూతన యువజన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అక్టోబర్ 3 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో గౌడ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో గౌడ యువజన సమావేశం ఏర్పాటు అనంతరం నూతన గౌడ సంఘ యువజన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా బూడిద రాజు గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ మొగులగాని నవీన్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ బిసు సురేష్ గౌడ్,జనరల్ సెక్రటరీగా కోల కుమార్ గౌడ్,జాయింట్ సెక్రెటరీగా కసాబు వేణు గౌడ్,కోశాధికారిగా బత్తిని సంతోష్ గౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ గా బీస్ దయాకర్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా బూడిద వెంకటేష్ గౌడ్,మచ్చ నాగేష్ గౌడ్,బిసు కిరణ్ గౌడ్,బత్తిని పవన్ గౌడ్,కోల నితిన్ గౌడ్,కసాబు ప్రదీప్ గౌడ్,మొగలగాని ప్రవీణ్ గౌడ్, పంజాల ప్రసాద్ గౌడ్,మల్లం శివ గౌడ్ లను ఎన్నుకున్నారు,అనంతరం నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో పల్లెపహడు గౌడ సంఘ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్,ఉపాధ్యక్షులు కోల పెద్ద ముత్తయ్య,కార్యదర్శి బత్తిని నాగరాజు,డైరెక్టర్లు పరశురాములు,బాబు,రవి, పుల్లయ్య,ముత్తయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు,

## మైన్స్ విభాగంలోని కార్మికుల ఆహ్వానం



మన సాక్షి గొంతుక గోదావరిఖనిపాలకుర్తి మండల. బసంత నగర్. మేరకు అల్ట్రాటెక్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా, దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, విజయానికి ప్రతీకగా భావించే జమ్మి చెట్టు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, కౌశిక హరి ప్లాంటెడ్ శ్రీనివాస్ రెడ్డి, మైన్స్ కర్మాగార అధికారులు మరియు కార్మికులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు బత్తిని సతీష్, పెరుమాండ్ల రమేష్, దాడి బాపు, ఇతర నాయకులు ముల్కల కొమురయ్య, బండి శ్రీను, బైరి రామకృష్ణ, తిరుపతి, పూసల ప్రసాద్, సాదిక్, వెంకటస్వామి పాల్గొన్నారు. అలాగే, యాష్ ట్యాంకర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి నాగరాజు, యువ నాయకులు నీరువాట్ల సతీష్ తో పాటు అధిక సంఖ్యలో పర్మనెంట్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని అధ్యక్షులు బయ్యపు. మనోహర్ రెడ్డి. దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు



## మాజీ మంత్రిని మర్యాదగా కలిసిన కాంగ్రెస్ అధ్యక్షుడు

## కుందూరు వెంకట్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు నల్లగొండ జిల్లా అనుమల మండలం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి దసరా పండగ సందర్భంగా మాజీ సీఎల్పీ నేత అయినటువంటి కుందూరు జానారెడ్డి ని మరియు నాగార్జునసాగర్ శాసనసభ్యులు అయినటువంటి కుందూరు జై వీర్ ని నాగార్జునసాగర్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ అధ్యక్షులు అయినటువంటి కుందూరు వెంకటరెడ్డి కలిశారు ఇట్టి సందర్భంలో మాజీ సీఎల్పీ నేత స్థానిక ఎలక్షన్ల సంబంధించినటువంటి పలు సూచనలు చేశాడు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజా రమేష్, అన్వరుద్దీన్ నాకరికంటి సైదులు పలువురు పాల్గొన్నారు.




## దసరా పండుగ సందర్భంగా ఆకెనపల్లి గ్రామంలో జమ్మి ఉత్సవం

మన సాక్షి గొంతుక గోదావరిఖని అంతర్గాం మండలం ఆకనపల్లి. ఈ కార్యక్రమాన్ని గ్రామాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం పట్ల అపారమైన నిబద్ధత చూపుతున్న గాదె సుధాకర్ గారు భక్తిశ్రద్ధతో సంఘటకంగా, సన్మార్గంగా నడిపించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు, పెద్దలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. సుధాకర్ ఊరు పట్ల ప్రేమ, ప్రజల సంక్షేమం పట్ల చూపే అనుబంధం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. గ్రామంలో కుదిరిన వ్యవస్థాపకత, ప్రజల పట్ల సేవాభావం, ఉత్సవాల నిర్వహణలో సుధాకర్ నాయకత్వం స్పష్టంగా కనిపించింది. సుధాకర్గారి దృష్టిలో గ్రామాభివృద్ధి, యువతకు ప్రేరణ, సాంప్రదాయ పరిరక్షణ మరియు ప్రజల సంక్షేమం అన్నీ ప్రధానమైనవిలి ఈ విధంగా ప్రజల విశ్వాసం, ఆదరణ, సమగ్ర సేవా తపన ద్వారా సుధాకర్ ఆకెనపల్లి గ్రామంలో ప్రతిభావంతమైన, ప్రజలందరికీ ఆదర్శమైన నాయకుడిగా నిలిచారు. గ్రామస్థులు మరియు భక్తులు ఆయనపై ఉన్న విశ్వాసం, మద్దతు, మరియు ఉత్సాహం రాబోయే రోజుల్లో ఆకెనపల్లి అభివృద్ధికి మరింత శక్తివంతమైన నాయకత్వం ఇచ్చేలా ఉంటుంది అని అభిప్రాయపడ్డారు.

## రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో



మన సాక్షి గొంతుక గోదావరిఖనిరామగుండం పరిశ్రమ ప్రాంతం. ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్. కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపి నా తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ కాంట్రాక్ట్ కార్మికుల కు దసరా పండుగ లాభాల బోనస్ 5500 రూపాయలు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఎకౌంట్లో నిన్న జమ్మవ్వడ%ా% జరిగిది.. కార్మికుల కొరకు నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కీలకగా వ్యవహరిస్తున్న మా గౌరవ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కార్మిక పక్షపాతి రామగుండం అభివృద్ధి బాటలో పయనిస్తున్న ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలతో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు ప్రతిదీ పరిష్కరించే దిశగా మీ సహకారం ఎప్పుడు ఉండాలని. కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా జర్నలిస్టు రాజేష్ జన్మదిన వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వనమా సూరి..

అతిథులుగా హాజరైన ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, నకరికంటి రమేష్..

అభినందనలు తెలిపిన మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు బాలస్వామి, వినోద్.




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర సీనియర్ జర్నలిస్ట్ మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం చిన్నం వారి టవర్స్ లో ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన జన్మదిన వేడుకల్లో దుబాసి రాజేష్ పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి,చేకూరి వినోద్, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, రావూరి కృష్ణ ప్రసాద్,ప్రచార కార్యదర్శులు పసుపులేటి శ్రీనివాసరావు,వేముల నవీన్,చల్లా శ్రీనివాస్ రెడ్డి,తోట సాయి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వనమా సూరి,మిరియాల రమణ గుప్త,వనమా కిరణ్,ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నకరికంటి రమేష్ పట్టణ ప్రముఖులు,స్నేహితులు, జర్నలిస్టులు తదితరులు హాజరై రాజేష్ కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.రాజేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.అనంతరం పలువురు ప్రముఖులు జర్నలిస్టులు రాజేష్ కి కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

### ఆటపాటలతో, డ్యాన్సులతో అలరించిన

# శంషాబాద్ కాంగ్రెస్ నేతలు

దసరా పండుగ సంబరాల్లో గడ్డం శేఖర్ యాదవ్ మిత్రబృందం సందడి



శంషాబాద్. మన సాక్షి గొంతుకశంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామం, అల్లికలు తండా, షాపూర్ తండా, మదనపల్లి కొత్త తండా, పెద్ద తుప్పర తండాల్లో దసరా పండుగ సందడి కాసింది. గిరిజన నాయకుల ఆహ్వానం మేరకు తుల్జాపూర్ భవాని మాత పూజా కార్యక్రమాల్లో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.తండాలోని ప్రజలతో కలిసి పూజల్లో పాల్గొని, ఆటపాటలతో, డ్యాన్సులతో దసరా పండుగ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, కొత్త తండా సర్పంచ్ దేవా నాయక్, ఉపసర్పంచ్ నాయక్ రవి నాయక్, సర్పంచి రాముల నాయక్, ఉపసర్పంచ్ సాత్విక్ నాయక్, ప్రసాద్ నాయక్, అనిల్ నాయక్, శంకర్ నాయక్, గౌస్, నజీర్ భాయ్, కుమార్ యాదవ్, రమేష్, ప్రవీణ్, సంజు, బబ్లు, శ్రీనాథ్, శివ యాదవ్, ప్రభు చారి, ఇమ్రాన్, అభిషేక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులకు సమాధానం చెప్పాలి




మన సాక్షి గొంతుక గోదావరిఖనిరామగుండం పారిశ్రమ ప్రాంతం.ఈనెల 22న, తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సింగరేణి చైర్మన్, గారు ప్రకటించిన సింగరేణి లాభాల వాట దసరా పండగకు వేయలేదనీ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్,( టి యు సీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి గారి మాటలు నీటి మీద మూటలుఅయ్యాయని, గెలిచిన సంఘాలు కూడా కాంట్రాక్టు కార్మికుల బోనస్ మీద పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమైన విషయమనివారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండగ బతుకమ్మ, దసరా పండుగకు ఇటు జీతాలు పడక అటు లాభాల బొనస్ పడక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనిప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ఆవేదన వ్యక్తంచేశారు.ఒకే పని ప్రదేశంలో పర్మినెంట్ కార్మికులకు 196600 రెండు రోజుల ముందే బోనస్ వేసి, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించిన 5,500 రూపాయలు సింగరేణి అధికారులు పర్యవేక్షణ లోపం మూలంగా, రామగుండం రీజియన్ లో మెజారిటీ కార్మికులు పండుగకు పస్తులుఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులలిఎడల మొదటి నుంచి సింగరేణి యాజమాన్యం ద్వితీయ పౌరులుగా కూడా గుర్తించడం లేదు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కార్మిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి అక్రమాలకు చోటు లేకుండా సక్రమంగా నిజమైన కాంట్రాక్టు కార్మికులకు ఓనర్స్ పంపిణీ వెంటనే జరిగేటి చూడాలని చేస్తున్నాము

### గౌతమినగర్ శాంతినగర్ కూడలి శ్రీశ్రీశ్రీ దుర్గామాత

# శరన్నవరాత్రి ఉత్సవళ్ళో



మన సాక్షి గొంతుక గోదావరిఖని గౌతమ్ నగర్. శుక్రవారం చివరి రోజున అమ్మవారి దగ్గర నిత్యం పూజలు చేసిన కలశం మరియు అమ్మవారు ధరించిన 2 వస్త్రాలను వేలం పాటలో చిలుముల జ్యోతి నాగరాజు దంపతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ అయ్యగారు కమిటీ సభ్యులు కోట రజిత రాజిరెడ్డి, నల్లాల ప్రణీత్, గోపగోనీ చంద్రమోహన్ గౌడ్, నీలి రాజ్ కుమార్, ప్రశాంత్, సూర్య తేజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలపల్లి లో దుర్గ దేవి నావరత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్లే



మన సాక్షి గొంతుక గోదావరిఖనిఅంతర్గాం మండలం మల్యాలపల్లిశాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మాల్యాలపల్లిలో నిర్వహించిన దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.ఎమ్మెల్లే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు పెండ్యాల మహేష్ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు, నాయకులు మరియు పలువురు విశేషంగా పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

# తెలిపిన మూడేడ్ల వెంకటరెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డికి జన్మదిన, విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేళ్ల వెంకటరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రజాసేవ, నిబద్ధత, పట్టుదల, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచిన నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడవగంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న శంకర్‌పల్లి బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): హైద్రాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శుక్రవారం ఎర్పాటు చేసిన ఆలయ్ బలయ్ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు. చేవెళ్ల ఏంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబిసి అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర బిజేపి అధ్యక్షులు రాంచందర్ రావు, రాజ్యసభ సభ్యులు, బిసి సంఘం అధ్యక్షులు ఆర్ క్రిష్ణయ్య, రాష్ట్ర నాయకులు ఆచారి, రాష్ట్ర బిజేపి కార్యదర్శి బండారు విజయలక్ష్మి, జిల్లా అద్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర బీజేవైఎం అద్యక్షులు గణేష్ కుందే, రాష్ట్ర నాయకులను శంకర్‌పల్లి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల సంతోషమే నిజమైన పండుగ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ చేవెళ్ల: (రాజేష్ గౌడ్ గండేటి):దసరా పర్వదినం సందర్భంగా చేవెళ్లలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చేవెళ్లకు చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి శుక్రవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు సంతోషం కలిగించడం ద్వారానే పండగ ఆత్మస్థైరకత సాధిస్తుందని, వారిని గౌరవించడమే సమాజాభివృద్ధికి బాట వేస్తుందని అన్నారు. సమాజంలో సేవా కార్యకమాలు చేపట్టడంలో ఉన్న ఆత్మ సంతృప్తికి మరెందులో లేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో భాగ్యమ్మ, భవాని, శ్రీమాన్ రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మౌనిక, వీహాలు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు

### మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బలవంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బలవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ కి నిధులు కేటాయించాలి




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి) ఇంటికి బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ కు విచ్చేసిన సందర్భంగా మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని విజ్ఞాపన చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు,మిట్టపల్లి సత్యంబాబు,కొల్లా రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా,దేవిశెట్టి రంగారావు,మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్ రావు, కోశాధికారి చేడే రామకోటేశ్వరరావు,మధిర టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్,కోశాధికారి వేములపల్లి శ్రీనివాసరావు,మాజీ మండల అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, నేరెళ్ళ శ్రీనివాసరావు,కాజా శ్రీనివాసరావు,ఇరుకుళ్ళ సురేష్, వనమా పూర్ణచంద్రరావు,కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ,ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు,కొల్లా శ్రీనివాసరావు మాధవరపు నాగేశ్వరరావు,చెడే అర్జున్,కోనా శ్రీనివాసరావు,చిన్నం శ్రీనివాసరావు,ధరణి,నంబూరు శ్రీరామ్మూర్తి,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ,వేములపల్లి మల్లికార్జునరావు,వేముల నవీన్, కేతేపల్లి రామ్మోహన్ రావు,దొడ్డా శ్రీనివాసరావు,బవిరిశెట్టి సీతారాములు,చెడే సీతారాములు, జల్లా రాధాకృష్ణమూర్తి తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## అధిష్టానం ఆదేశిస్తే పోచంపల్లి సర్పంచ్ గా పోటీకి సిద్ధం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడంతో గుర్రంపోడు మండలం పోచంపల్లి సర్పంచ్ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి పోచంపల్లి గ్రామానికి చెందిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ ప్రధాన అనుచరుడు గుండ్ల ఎల్లేష్ సతీమణి గుండ్ల కరుణ పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు నోముల భగత్ కుటుంబానికి దగ్గరగా ఉండడం,నిత్యం ప్రజలతో మమేకమై ఉండడం, బిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ప్రజల పక్షాన నిలబడడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు.బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో ఆమె పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు ఇప్పటికే వారు పోటీ చేసేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు తెలిపారు

## బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎంపీటీసీ బరిలో ఉంటాను

### మొదలైన ఎన్నికల వేడి..... ఎంపీటీసీ టికెట్టు ఆశిస్తున్న తిరుమలాయపాలెం కొమ్ము వీరబాబు....



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 3 //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం ఎంపీటీసీ బరిలో నేనున్నానంటూ కొమ్ము వీరబాబు 36 సంవత్సరాలు చదువు డిగ్రీ పూర్తి చేసినాడు.. విద్యాభ్యాసం 1 నుండి 5 వరకు ప్రైమరీ స్కూల్ తిరుమలాయపాలెం . 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు గోకినపల్లి హాస్టల్. ఉంటూ ఇంటర్మీడియట్ పూర్తి చేసి డిగ్రీ శీలం సిద్దారెడ్డి కాలేజీ, ఖమ్మం. విద్యాభ్యాసం నుండి రాజకీయాలపై మక్కువ తోటి విద్యార్థి దశ నుండే ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ విద్యార్థి నాయకుడిగా ఉద్యమ పార్టీగా చేసిన అనుభవం. ఆ తర్వాత డివైఎఫ్ఐ లో చేరి మండల నాయకత్వంలో ప్రధాన భూమిక పోషించినాడు అనంతరం జరిగిన రాజకీయాల అనుభవాల దృష్ట్యా తెలంగాణ ఉద్యమంలో భాగమైన టిఆర్ఎస్ పార్టీలో చేరి 2014లో టిఆర్ఎస్ పార్టీకి సానుభూతిపరుడుగా పనిచేస్తూ టిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితుడై టీఆర్ఎస్ పార్టీలో చేరినాడు టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి సేవ చేస్తూ ఉన్నాడు గ్రామంలో కూడా మండల నాయకుడిగా గ్రామస్థాయిలో అందరితో కలిసి మెలిసి తిరుగుతూ అందరి ప్రజల మనోభావాలను తెలుసుకొని ప్రజలకు అనుకూలంగా సేవ చేసే సుగుణాలు ఉన్న నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు వ్యక్తిగతంగా ఆయనకు మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది టిఆర్ఎస్ పార్టీ తరపున అధిష్టానం ఆదేశిస్తే తిరుమలాయపాలెం ఎంపీటీసీ స్థానానికి పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని తన మనసులోని మాటను బహిర్గతంగా తెలియచేస్తున్నాను

# అమ్మమ్మను హత్య చేసిన మనవడు

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండల పరిధిలోని సకినివీడు గ్రామంలో అమ్మమ్మను మనవడు హత్య చేశాడు. సకినివీడు గ్రామానికి చెందిన శాఖమూరి పద్మ (60) నిద్రిస్తున్న సమయంలో మనవడు శాఖమూరి చీరాల సాయి హతమార్చినట్లు సమాచారం.సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టిన మధిర రూరల్ సిఐ మధు ఎర్రుపాలెం ఎస్సై రమేష్.గంజాయి మత్తులో ఈ హత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు.గ్రామంలో కొందరు యువకులు గంజాయిని విచ్చలవిడిగా సేవిస్తున్నారని ఇటువంటి వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## స్వాతంత్ర సమరయోధురాలు దమ్మాలపాటి రోశమ్మ కి నివాళులర్పించిన జవ్వాజి ఆనందరావు



మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు కీర్తిశేషులు దమ్మాలపాటి రోశమ్మ ఇటీవల మరణించగా వారి గృహాన్ని దర్శించి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన జవ్వాజి ఆనందరావు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు,మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్,బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కప్పాటి పాండురంగా రెడ్డి నియామకం.

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 3:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలానికి చెందిన కప్పటి పాండురంగారెడ్డికీ దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్ర జాగృతి అధినేత్రి అధ్యక్షురాలు శ్రీమతి కవిత రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా కప్పాటి పాండు రంగా రెడ్డిని నియమించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ,,జాగృతి యొక్క లక్ష్యం సామాజిక తెలంగాణను సాధించడం,ముఖ్యంగా సామాజిక న్యాయం,సమానత్వం,అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని పెంపొందించడం.రాష్ట్రంలో సామాజిక,ఆర్థిక అసమానతలను తగ్గించి,అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయే వ్యవస్థను నిర్మించడం జాగ్రత్తి యొక్క లక్ష్యమని తెలంగాణ సాధన కోసం అందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని,ఇప్పుడు సామాజిక తెలంగాణ కోసం పని చేయాలని ఈ సందర్భంగా ఉద్యమకారుడు పాండురంగా రెడ్డిని ఉద్దేశించి అన్నారు.అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ,,, ఆత్మ గౌరవంతో కూడిన తెలంగాణ కొసం అదినేత్రి కవితమ్మ అదేశించిన విదంగా రాష్ట్రంలో పేదల వైపు వుండి పోరాటం చేస్తూ సామాజిక తెలంగాణ ఏరాటే లక్ష్యంగా అధినేత్రి అదేశం మేరకు క్రమశిక్షణకు కట్టుబడి పనిచేస్తామని అన్నారు...

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థిలను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. శుక్రవారం యాచారం మండల మాల్ కేంద్రంలోని పొన్నగంటి కృష్ణ గార్డెన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ సమావేశానికి హాజరైన, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ అమలు చేయడం విఫలమైందని అన్నారు. సిపిఎం అభ్యర్థులు నిరంతర%శీ% ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తారని అన్నారు.సిపిఎం కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి. బ్రహ్మయ్య ,ఏ జంగయ్య, చందు నాయక్ , మండల కమిటీ సభ్యులు, డి.పెద్దయ్య, పి వెంకటయ్య, తావునాయక్ కె.జగన్, యు.జంగయ్య, ఎమ్. లాజర్, కె.విప్లవ కుమార్, పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న అమ్మవారి వస్త్రాల వేలంపాట




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 03 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి

(గంగాధర మధుసూదన్)దుర్గదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మండలంలోని భీంరాజ్‌పల్లి గ్రామంలో తొమ్మిదిరోజుల పాటు పూజలందుకున్న దుర్గదేవి చీరలు, మహాకలశం, ఇతర సామాగ్రి వేలంపాట ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అమ్మవారి కానుకలను వేలం వేయగా చాలా మంది ఆసక్తి కనబర్చారు. పోటాపోటీగా వేలం పాటల ఆసక్తి చూపడం ఆకట్టుకుంది. అమ్మవారి ప్రధాన కలశం బొమ్మెన కుమార్, మాదవి దంపతులు రూ.12,116కు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచారులు దంపతులు ప్రత్యేకంగా ఆశీర్వదించారు. గుడి వద్ద నుంచి మహాకలశాన్ని దక్కించుకున్న బొమ్మెన కుమార్, మాదవి దంపతులకు స్వగహం వరకు డప్పు చప్పుళ్ల మధ్య ఇంటికి చేర్చారు. అలాగే చీరలు వేలం వేయగా బాలత్రిపుర సుందరి చీర కళ్లెం తిరుపతిరెడ్డి, అంజలి దంపతులు రూ.5516కు దక్కించుకున్నారు. శ్రీగాయత్రిమాత చీరను సామల జనార్దన్%-%రాజేశ్వరి దంపతులు రూ.4116కు దక్కించుకున్నారు. కాత్యాయిని దేవి చీరను రేవెల్ల స్వామి%-%ప్రేమలత దంపతులు రూ.4116కు దక్కించుకున్నారు. శ్రీ మహాలక్ష్మీ చీరను సింగారపు రాజ్‌కుమార్%-%అఖిల దంపతులు రూ.11,116కు దక్కించుకున్నారు. శ్రీ లలితదేవి చీరను రేవెల్ల గంగయ్య%-%సునీత దంపతులు రూ.6616కు దక్కించుకున్నారు. మహాచండీ దేవి చీరను ఎనగందుల రామయ్య%-%లక్ష్మీ దంపతులు రూ.6216కు దక్కించుకున్నారు. శ్రీదుర్గదేవి చీరను ఎనగందుల తిరుపతి%-%సంతోషి దంపతులు రూ.5116కు దక్కించుకున్నారు. మహిషసురమర్దిని చీరను సింగారపు రాజ్‌కుమార్%-%అఖిల దంపతులు రూ.9816కు దక్కించుకున్నారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి చీరను రూ.9116 కు గరిగంటి పవన్%-%దివ్య దంపతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్, కంది స్వామి, పొట్ట తిరుపతి, శ్రావణ్, మహేష్, రూపేష్, సందీప్, ఆకాష్, పవన్,పెద్దయ్య,సత్తయ్య పాల్గొన్నారు.



# ఘనంగా ఓణీల వేడుక

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం వంగవీడు గ్రామా%శీ% స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన దర్శి పాపారావు రాజేశ్వరి దంపతుల పెద్ద కుమార్తె శ్రావ్యశ్రీ ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాలలో ఎంబిబిఎస్ లో ఫ్రీ సీటు సంపాదించినందుకు గాను అలాగే చిన్న కుమార్తె సౌమ్యశ్రీ కి ఓనీల వేడుక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు విచ్చేసి పెద్ద పాపను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసి చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మూడ్ ప్రియాంక వంగవీడు మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి-వీరారెడ్డి ఉప సర్పంచ్ దర్శి మురళి మదిర నియోజకవర్గ యువజన విభాగ నాయకులు కోనా నరేందర్ రెడ్డి వంగవీటి గ్రామ మాజీ వార్డ్ మెంబర్ మోదుగు అరుణ సంపత్ వివిధ హోదాలలో ఉన్న గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



### నూతన వధూవరులను ఆశీర్వదించిన

# కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్
మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోటా రామారావు అలివేలు దంపతుల కుమారుడు రాజేష్ సుమ ల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరూం శెట్టి కిషోర్,మదిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి,జూనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్తా ఈశ్వరరావు, కోటా దేవిడ్,పుట్టా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జమ్మి పూజ...

మన సాక్షి గొంతుక టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 3
హైదరాబాద్ ఆత్మకూర్ మండలం నీరుకుళ్ళ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు ఆధ్వర్యంలో దసరా పండుగ ఉత్సవాలు మరియు జమ్మి పూజ వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం పట్ల అపారమైన నిబద్ధత చూపుతున్న నీలం రాజు భక్తిశ్రద్ధలతో వేద పండితుల మధ్య సన్మార్గంగా నడిపించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కొత్త అల్లుళ్లు నూతన ఉత్సాహంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. నీలం రాజు ఊరు పట్ల ప్రేమ, ప్రజల సంక్షేమం పట్ల చూపే మంచితనం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. గ్రామంలో కుదిరిన వ్యవస్థాపకత, ప్రజల పట్ల సేవాభావం దసరా ఉత్సవాల నిర్వహణలో నీలం రాజు నాయకత్వం స్పష్టంగా కనిపించిందిరాజు నాయకత్వంలో గ్రామాభివృద్ధి, యువతకు ప్రేరణ, సాంప్రదాయ పరిరక్షణ మరియు ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతతో ముందుకు పోవడం ప్రజల విశ్వాసం, ఆదరణ, సమగ్ర సేవా తపన ద్వారా నీలం రాజు గ్రామంలో ప్రతిభావంతమైన, ప్రజలందరికీ ఆదర్శమైన నాయకుడిగా నిలిచారనీ. పలువురు మేధావులు అభిప్రాయపడ్డారు. గ్రామస్థులు మరియు భక్తులు ఆయనపై ఉన్న విశ్వాసం, మద్దతు, మరియు ఉత్సాహం రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధికి మంచి శక్తివంతమైన నాయకత్వం వచ్చిందని గ్రామంలోని మెజార్టీ ప్రజలు అభిప్రాయపడుతున్నారు



# కొండకల్ గ్రామంలో అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):
అమ్మవారి మండపం వద్ద అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం అని భానూరి కృష్ణ యాదవ్ అన్నారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని సమయానికి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 3
వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామ శివారులోని కోడిగుడ్ల(పౌల్ట్రీ) పరిశ్రమలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పరిశ్రమ మేనేజర్ కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతపురం జిల్లా, వజ్రకరూరు మండలం, కొత్తకోట గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఈశ్వరి(33) నాగార్జున గత ఐదు సంవత్సరాల నుంచి పరిశ్రమల్లో సూపర్వైజర్ లుగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఈశ్వరి మృతి చెంది ఉండడంతో పరిశ్రమ మేనేజర్ వీరేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. ఈశ్వరి మెడకు గాయాలవడంతో అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. భర్త నాగార్జున ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతురాలికి 15 సంవత్సరాల లోపు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# బిజెపి పార్టీ ఆఫీసులో మండల సమావేశం.




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని బీజేపీ మండల పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ,జడ్పీటీసీ మరియు గ్రామ పంచాయతీ,వార్డ్ మెంబర్లుగా పోటీ చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దినేని వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య,అధ్యక్షులు బక్క సత్తిమూర్తి,మాజి అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, సిహెచ్ కృష్ణా,నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు,చెన్నూరి నాగచారి,షేక్ సిద్దుమియా,కోట సికిందర్,నరసింశెట్టి కృష్ణాయ్య, చింతలా తతారావు,సిధార్ధ, హేమంత్,బల్లి పిచ్చరావు,దేశాన్ని గోపాలరావు,శ్రీనివాసరెడ్డి,వేముల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



### మంచిరెడ్డి కిషన్ రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు

# తెలిపిన కురుమ సంఘం సభ్యులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన కురుమ సంఘ సభ్యులు.




### చేగుంట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో సద్దుల

# బతుకమ్మ దసరా పండుగసంబరాలు

మన సాక్షి గుంతక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 3 చేగుంట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో సద్దుల బతుకమ్మ దసరా పండగ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సంబరానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి, పల్లె క్రాంతి కుమార్, మంచి కట్ల వంశీ హాజరైనారు. వారు అక్కడ పెట్టిన బతుకమ్మలను చూసి చాలా సంతోషపడ్డారు. వారితో పాటు కలిసి డాన్సులు చేశారు. ఆడపడుచులు చేసిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో ఇలా బతుకమ్మ సంబరాలు చేయడం ఇది మొదటిసారి ఇంకా ఆడపడుచులు ఇంకా మంచిగా బతకములు చేసి ఇంకా మంచిగా గిఫ్టులు తీసుకోవాలి దసరా పండుగ మనం ఎందుకు జరుపుకుంటామంటేఅత్యంత ప్రాచుర్యం పొందిన కథ రామాయణం నుండి వచ్చింది. దుర్గాదేవి ఆశీర్వాదంతో శ్రీరాముడు సీతను అపహరించిన రాక్షస రాజు రావణుడితో భీకర యుద్ధం చేశాడు. పదవ రోజున, రాముడు రావణుడిని ఓడించాడు, ఇది చెడుపై మంచి విజయానికి ప్రతీకరాముడు విజయం సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకుంటునారుదసరా అనేది హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగ, ఇది దుర్గమాత, రాముడు విజయం సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారు. అనంతరంకాలనీవాసులు వీరిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆడపడుచులు చిన్నపిల్లలు కాలనీవాసులు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగినది



# వడియారం గ్రామంలో దసరా సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 3 చేగుంట మండలం వడియారం గ్రామంలో ఆ దేవాలయం వద్ద దుర్గ మాత హనుమాన్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. దసరా పండుగ పునస్కరించుకొని శర్మ పంతులు ఆధ్వర్యంలో జమ్మి పూజ చేయడం జరిగింది. ఇక్కడ ప్రత్యేకత ఏంటంటే లడ్డూలను వేలం లో గెలుచుకున్న వారిచే రావణాసురుని దహనం చేయించడం జరుగుతుంది. రావణాసురుని దహనం గత 16 సంవత్సరాల నుండి జరుగుతున్నది. లడ్డూలు గెలుచుకున్న వారిలో మొదటి లడ్డుబొల్లి నర్సింలు,రెండవ లడ్డుదత్త గారి శ్రీను సన్స్ మూడవ లడ్డు బొల్లి సిద్ధిరాములు దేవి నవరాత్రుల లడ్డూలను గెలుచుకున్న వారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు చిన్నపిల్లలు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొనడం జరిగినది.



## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన గాజుల శ్రీనివాస్ కి మహంకాళి

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం మందమర్రి మండలం రామకృష్ణాపూర్ చెందిన గాజుల శ్రీనివాస్ గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన సందర్భంగా మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానిచ్చారు ఈ సందర్భంగా గాజుల శ్రీను మాట్లాడుతూ నాకు ఈ యొక్క ఉద్యోగం రావడం కోసం ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహకరించినటువంటి కుటుంబ సభ్యులకు మరియు కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియచేసారు మహంకాళి ఆలయం అభివృద్ధి కొరకు తన వంతు సహాయం చేస్తానని మాటిచ్చారు ఈ సందర్భంగా కాలనీవాసులు మరియు మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు గాజుల శ్రీనివాస్ కి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు కున్సోత్ సతీష్ రామ్, కున్సోత్ సంతోష్ రామ్ పాక అంజయ్య, గుర్రాల సత్యనారాయణ, తేజావత్ క్రాంతి కుమార్, కాశీనాథ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## దుర్గామాత అమ్మవారిముక్కు

### పుడకను.. 1,15,000/- లకు కైవసం చేసుకున్న బూర్గుల నవీన్ కుమార్

పెద్దపులి నాగారం అంబేద్కర్ కాలనీలోని దుర్గామాత గ్రామ ప్రజలందరినీ చల్లంగా చూడమ్మా.... బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ (మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలోని. పెద్దపులి నాగారం గ్రామంలో... బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... అంబేద్కర్ కాలనీలోని దుర్గామాత అమ్మవారికి... ఐదు సంవత్సరాల పాటు అమ్మవారి విగ్రహాన్ని ఇప్పిస్తానని తెలియజేస్తూ.. ఐదు సంవత్సరాల వరకు మొదటి పూజ నేనే నిర్వహిస్తానని.. తెలియజేస్తూ దేవి నవరాత్రులలో భాగంగా.. శ్రీ శ్రీ అంబేద్కర్ దుర్గామాత అమ్మవారి వద్ద ముక్కుపుడకలు మరియు అమ్మవారి చీరలు వేలంపాటలు వేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు.. నవీన్ కుమార్.. అమ్మవారి ముక్కుపుడకను 11,1,500/- రూపాయలకు.. కైవసం చేసుకోవడం జరిగింది.. ఆ తల్లి దీవెనలు గ్రామ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని



భక్తులందరినీ మంచి దారిలో నడిపే విధంగా.. అమ్మవారిని కోరుకుంటున్నట్టుగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు సభ్యులు వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## గణేష్ నగర్ కాలనీలో గుంతలు పూడ్చిన యూత్ సభ్యులు

మన సాక్షి గొంతుక న్యూస్/జఫర్ గడ్:జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని గణేష్ నగర్ కాలనీలో రోడ్లు కొన్ని సంవత్సరాల నుండి గుంతలుగా ఉండటంతో వాహన దారులకు,మరియు బాటసారులకు ఇబ్బందిగా ఉండటంతో యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి శ్రమ దానం చేసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను డోజర్ ద్వారా తొలగించడం జరిగింది.గుంతలుగా ఉన్న దగ్గర సిమెంట్ ద్వారా గుంతలు పూడ్చి చదును చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికి అయినా స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పట్టపురి రజినికాంత్,కిరణ్,రఘు, పట్టపూరి కిరణ్ కుమార్ శ్రీకాంత్,రజనీకాంత్,అఖిల్,అనిల్,సునీల్,మాత్రాశి రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బంగారం నేలలో వికసించిన విద్యాకుసుమం

మాజీ సింగరేణి కార్మికుడి కుమారునికి వరుసగా గ్రూప్ 2,3,4 ఉద్యోగాలుగ్రూప్ 2 లో ఎంపీవో ఉద్యోగానికి ఎంపికయిన రామకృష్ణాపూర్ వాసి గాజుల శ్రీనివాస్మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా,రామకృష్ణాపూర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన ఏఐటీయూసీ నాయకుడు దివంగత కామ్రేడ్ గాజుల రాయమల్లు - మణెమ్మ గారి కుమారుడు గాజుల శ్రీనివాస్ టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్స్ పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి 3 ఉద్యోగాలు సాధించడం జరిగింది..స్థానిక రామకృష్ణాపూర్ లో 10 వ తరగతి వరకు, %ంతీఎ% జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి 95% మార్కులు సాధించడం జరిగింది.తర్వాత అనివార్య కారణాల వలన బి ఫార్మసీ విద్యను మధ్యలోనే వదిలేసి అంబేద్కర్ దూర విద్య ద్వారా డిగ్రీ పూర్తి చేసి ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా పనిచేయడం జరిగింది.2014 లో ఏ పి పి ఎస్ సి నిర్వహించిన పరీక్షలో విజయం సాధించి ప్రస్తుతం పంచాయతీ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్నారు.సహచరి గాజుల దివ్య న్యాయవాదిగా మంచిర్యాల జిల్లా కోర్టులో పనిచేస్తున్నారు,ఆమె ప్రోత్సాహంతో 10 తరగతి చదివే పిల్లలు ఉన్నప్పటికీ కూడా చదువులో వెనకడుగు వేయకుండా శ్రీనివాస్ గతంలో 2 సార్లు యూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలు రాయడం జరిగింది.సివిల్స్ సాధనే ధ్యేయంగా తన ప్రిపరేషన్ కొనసాగిస్తున్నారు,ఎన్ని ఇబ్బందులు ఎదురయినా కూడా పోటీ పరీక్షలో విజయం సాధిస్తున్న గాజుల శ్రీనివాస్ ను పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు అభినందించారు.




## నంచర్లలో దుర్గామాత నిమజ్జన ఉత్సవం ఘనంగా

మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 03: మహబూబ్ నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో విజయదశమి సందర్భంగా దుర్గామాత విగ్రహాల నిమజ్జన ఉత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.గ్రామంలోని జాగృతి యువజన సంఘం, గొల్లవాడ, ఎస్సీ కాలనీ, బంటువాడ ప్రాంతాలలో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. విజయదశమి నాడు మహిళలు, యువకులు, యువతులు కలిసి భజనలు, కీర్తనలు చేస్తూ, దాండియా ఆడుతూ ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు.తరువాత గ్రామం సమీపంలోని బంతికుంట వద్ద విశేష పూజలు చేసి అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. అనంతరం సంప్రదాయంగా జమ్మిని తెంపి ఒకరికొకరు జమ్మి పెట్టుకుని ఆలింగనం చేసుకోవడం ద్వారా సౌహార్ద వాతావరణాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది.కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భజన మండలి సభ్యులు, జాగృతి యువజన సంఘం కార్యకర్తలు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర

గంగారం అక్టోబర్ 03 ( మన సాక్షి గొంతుక ) శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గంగారం మండల కేంద్రంలో కోమాట్లగూడెం గ్రామంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాల శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాత తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాతను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూత్ కమిటీ వారు



ప్రత్యేకంగా అలకరించిన వాహనంలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి శుక్రవారం రోజున జరిగిన ఊరేగింపులో గ్రామంలో ని మహిళలు, పెద్దలు, యువతీ యువకులు అటపాటలు, నృత్యాలు చేస్తు అంగరంగ వైభవంగా ఊరేగింపు సాగింది . యూత్ సభ్యులు అమ్మవారి చీరలు, లడ్డు వేలం వేయగా భక్తులు అధిక సంఖ్యలో పోటీ పడ్డారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, మహిళలు, శివాజీ యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### బిఆర్ఎస్ నాయకులు కందునూరి పాండు



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన కందునూరు పాండు మాట్లాడుతూ, కొంతమంది అసూయతో అతను బిజెపి నాయకుడు కాదు అని అనడం సరికాదని, గతంలో బిజెపి బలోపేతానికి కృషి చేశానని, కొంతమంది స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని నేను పార్టీ మారడంపై విమర్శలు చేయడం సరికాదని, బిఆర్ఎస్ లో చేరిన నేను జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు కట్కూర్ టిఆర్ఎస్ నాయకుల సహకారంతో బిఆర్ఎస్ పార్టీ కి మరింత సేవలందిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



## ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

### కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు ఇచ్చిన గుర్రపు బాలరాజు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎంపీటీసీ-1 లో ఎంపిటిసిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని మండల ఇంచార్జ్ బండకింది హరిబాబుకు దరఖాస్తు పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడిగా, జిల్లా, రాష్ట్ర లీడర్ గా, మండల యూత్ అధ్యక్షుడిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షుడిగా పదవులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని నేడు ఎంపిటిసి ఎన్నికలలో పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని కోరారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసి 1 లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తానని దిమా వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేకు దసరా పండుగ

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ వైస్ ఎంపీపీ



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డికి బచ్చన్నపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగృహానికి వెళ్లి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానంతో ఇంటికి వచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయకత్వంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందిందని, వారి అండదండలతో బచ్చన్నపేట మండలంలో రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండాఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# జెడ్పిటిసి ఎన్నికలలో అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

## కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు..





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రాజకీయం షురూ అయింది. మండల ఇన్చార్జిగా బండ కింది హరిబాబును జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరీ ప్రతాపరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీటు ఆశిస్తున్న  జెడ్పిటిసి అభ్యర్థులు దరఖాస్తులను మండల ఇన్చార్జికి అందజేశారు. జెడ్పిటిసి అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



జంగిటి విద్యనాథ్, నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు,గిద్దెల రమేష్, వంచ వెంకటరెడ్డి ప్రధానంగా దరఖాస్తు చేసుకోగా, ఎంపిటిసి అభ్యర్థులుగా బచ్చన్నపేట ఎంపిటిసి 1 కు గుర్రపు బాలరాజు, కోడూరి మహాత్మ చారి దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట ఎంపిటిసి 2 కు  జిల్లా అనంతలక్ష్మి, రాజేశ్వర్ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ బండ కింది హరిబాబు, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ మాట్లాడుతూ ఈరోజు జెడ్పిటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా 13 మంది దరఖాస్తు చేసుకున్నారని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరీ ప్రతాపరెడ్డి దృష్టికి ఈ సమాచారాన్ని తీసుకువెళ్తామని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీటు ఎవరికి వచ్చినా అందరూ కలిసి అభ్యర్థి నీ గెలిపించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జిల్లా సందీప్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, చెరుకూరి శ్రీనివాస్, కంఠం కరుణాకర్, గంగరబోయిన మహేందర్, కొండా హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు